
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 15 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

నెల్లూరు : ఈ నెల 19న విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్లు ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలు మూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీల కతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనంలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి రమేష్ బాబు, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌సి కమిషనర్ ఛైర్మన్ ఎమ్ విక్టర్ ప్రసాద్

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



ప్రజాశక్తి-నెల్లూరు

హామీలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 34వ రోజు కొనసాగింది. భోగి పండుగను పురస్కరించుకుని ఆదివారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్లకు జిల్లా అధికారులు అందజేసిన నోటీసు కాగితాలను, ఎస్మా చట్టం ప్రతులను అంగన్‌వాడీలు భోగి మంటల్లో వేసి దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు 24 గంటల రిలే దీక్షల్లో నగర పరిధిలోని కార్యకర్తలు, హెల్పర్స్ కూర్చున్నారు. ఈ దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మద్దతుగా మాట్లాడారు. గడిచిన 34 రోజులుగా అంగన్‌వాడీలు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం అనివార్యమైన పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. 5 సార్లు చర్చలకు ఆహ్వానించినప్పటికీ ఫలితం లేదన్నారు. ప్రజలందరూ పండుగ మూడు రోజుల పాటు తమ ఇళ్ల వద్దనే ఉంటారని, అందుకే అంగన్‌వాడీలు ప్రజల వద్దకెళ్లి తమ సమస్యలను



భోగి మంటల్లో షోకాజ్, ఎస్మా చట్టం ప్రతులు దగ్ధం

వివరించి, తమ ఆందోళన న్యాబద్ధమైనదని విరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తలకృష్ణయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్, సిఐటియు నగర నాయకులు కాయం శ్రీనివాసులు, పి.సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి నాయకులు పాటల శ్రీనయ్య, నారాయణ, క్రిష్ణమూర్తి, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ సిఐటియు అధ్యక్షులు కొండా ప్రసాద్, సూళ్లూరుపేట షార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుధాకర్, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సంపూర్ణమ్మ సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో ఎస్మా చట్టం ప్రతులు

అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని సిఐటియు నెల్లూరు నగర్ కార్యదర్శి జి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగిస్తూ తెచ్చిన జిఒ నెంబర్ 2 నకలు ప్రతులను ఆదివారం వేకువజామున హరినాథపురం సెంటర్ ముత్తుకూరు గేటు వద్ద భోగి మంటలో వేసి దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగు తుంటే ప్రభుత్వం దున్నపోతు పై వాన పడ్డ చందంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా పండుగ రోజుల్లో అంగన్‌వాడీలు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు నాయకులు సుధాకర్, సంపూర్ణమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించేందుకు తీసుకొచ్చిన జిఒ నెంబర్ 2 కాపీలను భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. జగనన్నకు మనసు మారాలి- అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి అంటూ ముగ్గులు వేసి అంగన్‌శాడీలు ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు వద్ద 34వ నిరసన కొనసాగించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్ ఇందిరావతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు కత్తి బుజ్జమ్మ,కేకోటేశ్వరి,డి. వెంకటరమణమ్మ, సుస్మిత, సునీత,మల్లేశ్వరి, వాయాల జానకి,కే. సుశీల, వి కష్ణవేణి,బి. ఆదిలక్ష్మి,వి.మంగమ్మ ఉన్నారు.

కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా జిఒ కాపీలను సంక్రాంతి భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. కందుకూరలో జరుగు తున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శిబిరం వద్ద ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం శిబిరం వద్ద ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ప్రభావతి అధ్యక్షత వహించారు. ప్రభుత్వం వేతనాలు పెంచే వరకూ నిరవధిక దీక్షలు కొనసా గుతాయని నేతలు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ నిర్మల కుమారుడు రవితేజ రూ. 2 వేలు అంద జేశారు. శిబిరం పి కష్ణవేణి, శశికళకి అందజేశారు. సిఐటియు నాయకులు ఎస్‌ఏ గౌస్ మాట్లాడారు. జరీనా, అంజమ్మ ,రాజేశ్వరి, రాధా, సుభాషిణి, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు వర్కర్లు పాల్గొన్నారు.



ఉలవపాడులో..


కందుకూరులో..

ప్రజల మనిషి 'మన్సూర్' : సిపిఎం


మన్సూర్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన మన్సూర్ ప్రజల మనిషి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం మన్సూర్ 37వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు ఇసుక డొంకలోని మన్సూర్ సమాధి వద్ద సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. మూలం రమేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించిన మహనీయుడు మన్సూర్ అని కొనియాడారు. నెల్లూరు నగరంలో రౌడీయిజం, స్కిల్ గేమ్స్ రూపుమాపేందుకు ఆయన చేసిన కషి ఎనలేనిదన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ ప్రజా ఉద్యమం వైపు అడుగులు వేసిన ఆయన సమాజంలోని దోపిడిని, దుర్మార్గాలను అడ్డుకునేందుకు ముందు వరుసలో నిలిచారని కొనియాడారు. జిల్లా సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య సూచనలతో, అర్లప్ప సహకారంతో నగరంలో పెద్ద ఎత్తున యువకులను సమీకరించి స్కిల్ గేమ్స్, రౌడీయిజాన్ని పారద్రోలేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ క్రమంలో మాటు వేసి ఒక చేతిని దుండగులు నరికేసారని, అయినా మొక్కవోని దీక్షతో ఆయన ఉద్యమంలో పని చేశారన్నారు. 1987 జనవరి 14న రాడికల్ గుండాలు ఒక పథకం ప్రకారం హత్య చేశారన్నారు. ఆ దుర్మార్గులు మన్సూర్ ని భౌతికంగా ప్రజలకు, పార్టీకి దూరం చేసినా ఆయన ఆలోచనలు, ఆశయాలు ఎప్పటికీ సజీవంగా ఉంటా యన్నారు. నేటి తరం మన్సూర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

పలుచోట్ల 37వ వర్ధంతి

ఆయన ఆశయాలను ముం దుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కటారి అజయ్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు పి చంద్రారెడ్డి, నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కష్ణయ్య, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఏ


మన్సూర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి. నరసింహ, స్థానిక నాయకులు జి సురేష్, కె బాబు, ఏ ప్రసాద్, ఎన్ రాజా, జగదీష్ పాల్గొన్నారు.

సిపిఎం రూరల్ కార్యాలయంలో...

డివైఎఫ్ఐ యువజన ఉద్యమం జిల్లా నిర్మాణ నాయకులు కార్మికుల, కష్టజీవుల ఆశాజ్యోతి మన్సూర్ భాయ్ 37వ వర్ధంతికార్యక్రమం సిపిఎం రూరల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడారు. మన్సూర్ భాయ్ కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలకు ఆకర్షితులై ఇంజనీరింగ్ చదువుతూ డివైఎఫ్ఐ యువజన ఉద్యమాన్ని నిర్మిం చేందుకు కషి చేశారన్నారు. ఆ రోజుల్లోనే నగరంలో ఉన్నటువంటి అరాచకా రౌడీ మూకలను మట్టుపెట్టేందుకు విద్యార్థి, యువకులను చేసి పోరాడినారన్నారు.

మన్సూర్ జీవించి ఉన్న సమయంలో ఏదైతే ఆశించాడో ఆ ఆశయాల సాధన కోసం కష్టజీవులు, కార్మికులు విద్యార్థి యువజనలు ఐక్యమై సోషలిజం, కమ్యూనిజం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గసభ్యులు కిన్నెర కుమార్, కొండ ప్రసాద్ ,రూరల్ కమిటీ సభ్యులు రఫీ అహ్మద్, వీర్ల శ్రీనివాసులు,ఈ ఎస్ .బాబు, బాబు డి సంపత్ కుమార్ ఎస్.కె షంషాద్, ఎం మాలకొండయ్య , ఆవాజ్ జిల్లా నాయకులు ఆన్సర్, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి రావు, ఎస్ కే షబ్బీర్, రంగారావు పాల్గొన్నారు.

పోరాట యోధుడు మన్సూర్

నగర కమ్యూనిస్టు ఉద్యమంలో గొప్ప పోరాట యోధుడు కామ్రేడ్ మన్సూర్ భాయ్ అని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మన్సూర్ భాయ్ 37 వ వర్ధంతి కార్యక్రమాన్ని కోటమిట్ట సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మన్సూర్‌భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కష్ట జీవులు, కార్మికులు, పేదల కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ మన్సూర్ భాయ్ అన్నారు. నేటి యువత మన్సూర్‌భాయ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం నగర కమిటీ నాయకులు, ఆవాజ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.


మన్సూర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సిపిఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని లెనిన్ నగర్ శాఖ లో జెండా శాఖ జాయింట్ సెక్రెటరీ కోటేశ్వరరావు ఆదివారం ఆవిష్కరించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు పేదల బడుగు బలహీన వర్గాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది. ఇళ్ల స్థలాలు సాగు భూమికోసం పోరుబాట నిర్వహించి వేలేకరాల పేదలకు పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు ఎన్నికల టైం లో పేద ప్రజలకు ఉచిత పథకాలు ఇచ్చి ప్రజలకు అవసరమైన అభివద్ధి పనులను విస్మరి స్తుందన్నారు. సిపిఐ కార్యవర్గ సభ్యులు కె మురళి, బాల బ్రహ్మాచారి, ఆలూరి చంద్రశేఖర్, ఎల్ రావమ్మ , జయమ్మ , లీలమ్మ, డి జయమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈనెల15 నుంచి మూడు రోజులపాటు వలేటివారిపాలెం మండలంలోని కాకుటూరు బస్టాండ్ వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు పొడపాటి సుధాకర్ ఆదివారం విలేకర్లకు తెలిపారు. 15న సోమవారం సంక్రాంతి పండుగ రోజున మధ్యాహ్నం మూడు గంటల నుంచి నియోజకవర్గ స్థాయిలో మెగా ముగ్గుల పోటీలు జరుగుతాయని తెలిపారు. 16వ తేదీన మంగళవారం ఉదయం 8 గంటల నుంచి, 17వ తేదీ రాత్రి వరకు రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.


పొడపాటి సుధాకర్

వైసిపి పాలనలో సంక్రాంతి కానుక లేదు..

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రంజాన్, క్రిస్మస్ పండుగ, సంక్రాంతి పండుగ సమయాల్లో కానుక అందజేసే వారనినెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ప్రస్తుతం జగనాసుర పాలనలో అటువంటిదేమీ లేదని ఎద్దేవా చేశారు. పేదలు పండగపూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పేదల ఆకలి తీర్చే చంద్రన్నను గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు.



గోచిపాతల మోషే, టిడిపి నాయకులు

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో కందుకూరు ఊరి బయట ఉన్న పేద పిల్లలకు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందుగానే వాళ్లకి నూతన వస్త్రాలను బహుకరించారు. చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు ,సభ్యులు, ఇన్న మూరి శ్రీనివాసులు,చీదెళ్ళ కష్ణ, చక్కా చైతన్య గుప్తా,నూకల సుబ్బారావు ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి- కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయం ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జీర్ణోద్ధరణ కార్యక్రమం జరిగింది. అమ్మవారి ఆలయం ముందు రూ. 4 కోట్లతో నిర్మించే అనివేటి మండపం పనులు శరవేగంగా జరుగు తున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి చౌడూరి వెంకటేశ్వర్లు భార్య దత్తాత్రి కుమార్తె పూజిత కుమారుడు జ్ఞాన దీపక్ రూ 5116లు నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.



సిపిఎం సభ్యుడు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 32వ డివిజన్ సిపిఎం శాఖ సభ్యుడు ఎస్‌కె హుస్సేన్ పీర్ గుండె పోటుతో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య ,రూరల్ సెక్రెటేరియట్ సభ్యులు కిన్నెర కుమార్ తదితరులు మృతుడు ఎస్‌కె హుస్సేన్ పీర్ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే కలీం ఎస్డి రఫీ అహ్మద్, ఎస్ కె శంషాద్ తదితరులు కూడా ఎస్‌కె హుస్సేన్ పీర్ మృత దేహానికి నివాళులర్పించారు.


హుస్సేన్ పీర్ మృతదేహానికి వాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఆకట్టుకున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు


ఎడ్ల బలప్రదర్శన పోటీల దృశ్యం

ప్రజాశక్తి - కోవూరు : రాష్ట్ర స్థాయి బలప్రదర్శన పోటీలు ఆకట్టుకున్నాయి. కోవూరులోని కొత్తూరు రోడ్డు వద్దనున్న అరవింద రైసుమిల్లు వద్ద సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాష్ట్రస్థాయిలో ఎడ్ల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సలహా మండలి సభ్యులు డి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం సంక్రాంతిని పురస్కరించుకుని సంస్కృతి సంప్రాదాయలకు పెద్ద పీట వేస్తుం దన్నారు. గత మూడు దశాబ్దాలుగా కోవూరు బండ్ల సంఘం, కోవూరు రైతు సమన్వయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు జరుగు తున్నాయన్నారు. ఈ పోటీల్లో ప్రకాశం, బాపట్ల, తూర్పుగోదావరి, కష్ణా తదితర జిల్లాల నుంచి ఎడ్ల జతలు పాల్గొంటున్నాయన్నారు. ఎటువంటి అవాంఛనీ సంఘ టనలు జరగకుండా ఈ పోటీలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రైతు సమ న్వయ సంఘాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా కోవూరు సీఐ టివి శ్రీనివాసరావు, గౌడ్, వీరేంద్రబాబులు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్రెడ్డి., వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి, మైథిలీ థియేటర్ వినీత్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ సంఘం సభ్యులు, మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, దేవిరెడ్డి సురేష్రెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి విజయ కుమార్ రెడ్డి, ఎం. రమణారెడ్డి పాల్గొన్నారు.

కోవూరు ఎడ్ల జట్టుకు ప్రథమ స్థానం.

కోవూరులోని కొత్తూరు రోడ్డు అరవింద రైసుమిల్లు ప్రాంతంలో ఆదివారం భోగి పర్వదినం సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎడ్ల పోటీల్లో నెల్లూరు జిల్లా కోవూరు మండలానికి చెందిన చెన్నకేశవుల ఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకొంది. గెలుపొందిన విజేతలకు కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సైలు రంగనాథ్ గౌడ్, వీరేంద్రబాబులు, నిర్వాహకులు మల్లిఖార్జునరెడ్డి, సురేష్ రెడ్డి, బహుమతులను అందచేశారు.

విజేతలు వీరే...

నెల్లూరు జిల్లా కోవూరు మండలానికి చెందిన చెన్నకేశవుల ఎడ్ల జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. మొదటి బహుమతిని నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సోమశేఖర్రెడ్డి చే రూ. 15, 116 వెండి కప్పును అందచేశారు. రెండో బహుమతి సాధించిన చాముండేశ్వరి సీ వుడ్స్ గంగపట్నం ఎడ్ల జట్టుకు దండి వీరరాఘవయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సుబ్బమ్మ, కుమారులు రూ.13,116 అందచేశారు. దివంగత పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతి నాగార్జున, కుటుంబ సభ్యులు నిఖిల్లు వెండి కప్పును, తతీయ బహుమతి సాధించిన పాటూరు గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయర్ ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.10, 116లను దివంగత గాదిరాజు ప్రభాకర్రావు జ్ఞాపకార్థం వారి తమ్ముడు గాదిరాజు భాస్కర్రావు తనయుడు జీవన్ కష్ణ అందజేశారు. వెండి కప్పును దివంగత పాబ్బారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి అందజేశారు. నాలుగో బహుమతి బాపట్ల జిల్లా కంకటపాలెంకు చెందిన అభయాంజనేయ స్వామి ఎడ్ల జట్టుకు రూ.8,116లను దివంగత శిగినం ఆదిశేషయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆదినారాయణచే అందచేయగా వెండి కప్పునుదివంగత సాయం పరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కష్ణచైతన్య తరుపున మారుతీ నాగార్జున, నిఖిల్ అందజేశారు. ఐదో బహుమతిని కోవూరుకు చెందిన శ్రీ వీరాంజనేయ స్వామి ఎడ్లజట్టు కైవసం చేసుకుంది. రూ.6,116లను దివంగత గడ్డం చిన్న వెంగల్ రెడ్డి జ్ఞాపకారం వారి కుమారుడు వేణుచే పంపిణీ చేశారు. వెండి కప్పును దివంగత కైలాసం పద్మావతమ్మ జ్ఞాపకార్థం భర్త గోపాల్‌రెడ్డి అందజేశారు. సమన్వయ కమిటీ సభ్యులు మల్లికార్జున్రెడ్డి, నరేంద్రరెడ్డి, తాటిపర్తి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎపి. రమణారెడ్డి ఎస్ కే బాబు, వివిధ పార్టీ నేతలు పాల్గొన్నారు.


ప్రథమ బహుమతి అందుకుంటున్న కోవూరు ఎడ్ల జట్టు నిర్వాహకులు

స్వగ్రామాల అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-కందుకూరు : వివిధ ప్రాంతాల్లో స్థిరపడిననవారు తమ స్వగ్రామాల అభివృద్ధికి సహకారం అందించాలని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని మహాదేవపురం గ్రామ యువత ఆధ్వర్యంలో మీట్ విత్ ద లీడర్స్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని జి ఎస్ ఆర్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత యువత ఆధ్వర్యంలో నాయకులకు ఘన స్వాగతం పలికి సత్కరిం చారు. అనంతరం నాయకులు, యువకులతో అభిప్రాయాలు పంచుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల నుంచి బయటికి వెళ్లి వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా గ్రామంలో అభివద్ధి, సేవా కార్యక్రమాలపై దష్టి పెట్టాలని సూచించారు. ఏ రూపంలోనైనా సరే సొంతూరి రుణం తీర్చుకునేలా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాదేవపురం గ్రామం మొదటి నుంచి టిడిపికి కంచుకోట అని,



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

రాబోయే ఎన్నికల్లో కూడా యువత నడుం బిగించి పసుపు జెండా గెలుపు కోసం కషి చేయాలని కోరారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో మహాదేవపురం గ్రామ అభివద్ధి, సంక్షేమం కోసం శాయిశక్తులా కషి చేస్తానని ఇంటూరి నాగేశ్వరరావు హామీనిచ్చారు. దివి శివరాం మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో నేడు ప్రతి ఇంట్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఉండటానికి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపే కారణమన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో మార్పు కోసం యువత గట్టిగా పోరాడాలని సూచించారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నిర్వాహకులు గుళ్లా సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికష్ణ, నాయకులు చిట్టా బాబురావు, ఓరుగంటి రమణయ్య, ఓరుగంటి శేషారావు, ముప్పరాజు శ్రీహరి ఉన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - లింగసముద్రం : సంక్రాంతి పండుగను ప్రజలు నూతనోత్సాహంతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో జీవింఆలని జెడ్‌పిటిసి డాక్టర్ చెన్ను నళినిపద్మ, డాక్టర్ చెన్ను ప్రసాద్ దంపతులు ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో ఆనందం వెల్లి విరియాలని, మండలంలోని ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులకు వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఘనంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.


జెడ్‌పిటిసి డాక్టర్ నళిని పద్మ, డాక్టర్ చెన్ను ప్రసాద్ దంపతులు

నెల్లూరు అర్బన్: సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన క్లస్టర్-1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి -నెల్లూరు : రూరల్ 30వ డివిజన్ వైఎస్ఆర్ నగర్, మల్లయ్యగుంటలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు జరిగాయి. స్థానిక డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటే శ్వరరావు మాట్లాడారు. రాజేశ్వరమ్మ గిరిజన సంఘం నాయకులు ఆవుల చెంచయ్య స్థానిక మహిళా సంఘం నాయకులు వాణి, ఇంద్రజ ,చంద్రకళ,భవాని ,బుజ్జమ్మ డివైఎఫ్ఐ నాయకులు వాక్మెన్, పోలయ్య, చెంచయ్య ,పెంచలయ్య, సీనయ్య ఉన్నారు.





నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : భారతదేశ యువ సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా కందుకూరు కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాల నందు 54,700 విలువ చేసే, 50 నిల్కామల్ హ్యాండిల్ లెస్ కుర్చీలు, బ్లూస్టార్ వాటర్ డిస్పెన్సర్, నిత్యావసరాలను అందజేశారు. అనంతరం పిల్లలకి స్నాక్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం ఎందరో యువకులు పలు ప్రాంతాల నుంచి విరిళాలు ఇచ్చారు. బెల్లం మనోజ్ ఆర్గనైజ్ చేసిన ఈ కార్యక్రమంలో పొడపాటి శివ కుమార్, తొట్టెంపూడి పథ్వీరాజ్, దొరడ్ల ప్రవీణ్, పరిటాల సాయి తరుణ్, సంగ గోవర్ధన్, దుంప విష్ణు, షేక్ ముజీబ్, నంబూరి రాము,పాఠశాల కరెస్పాండెంట్ యస్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

16న ఆటల పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : సంక్రాంతిని పురస్కరించుకని ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో కందుకూరు ఆరో వార్డు సుందరయ్య నగర్‌లో ఈనెల16వ తేదీన ఆటల పోటీలు జరుగు తున్నాయని మహిళా సంఘం నాయకులు యస్‌కె మున్వర్ సుల్తానా తెలిపారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేస్తామన్నారు. జయప్రదం చేయాలని నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా,వార్డు బాధ్యులు ఎస్కే మల్లికా. ఎం పద్మ కోరారు.



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

యథేచ్ఛగా ఇసుక రవాణా

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలో అక్రమ ఇసుక రవాణా విచ్చలవిడిగా తయారైంది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అధికారుల పూర్తి సహకారంతో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం. మండలంలో సుమారు 10 నుండి 15 ట్రాక్టర్లు ప్రతిరోజూ వివిధ గ్రామాలకు చెందిన వాగులలో ఇసుకను తవ్వి విచ్చలవిడిగా అధిక రేట్లకు అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇసుక తవ్వకునే వాగు నుండి దూరాన్ని బట్టి రేటును నిర్ణయిస్తున్నారు. అక్రమ రవాణా అడ్డుకట్టకు ప్రభుత్వం సెబ్ అధికారులను నియమిస్తే వారు ఒక్కొక్క ఇసుక ట్రాక్టర్‌కు నెలకు రూ.5వేల నుండి రూ.8 వేలను వసూలు చేస్తూ పరోక్షంగా ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమార్కులలో ఒకరిని మధ్యవర్తిగా ఉంచుతూ అక్రమార్కుల నుండి నగదు వసూలు చేసి సెబ్ అధికారులకు అప్పజెప్పేటట్లుగా నియమించుకున్నారని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. వాగులలో ఇసుకను అక్రమంగా తరలించకూడదనే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుక అక్రమార్కులు విచ్చలవిడిగా అడ్డగోలుగా ఇసుకను తవ్వుకుంటూ సుమారు లక్షల రూపాయల మేర ప్రభుత్వ ఆస్తిని కొల్లగొడుతున్నారు. సంక్షేమ పథకాల అమలు తీరుపై రెవెన్యూ అధికారులు పూర్తిగా సన్నద్ధం కావడం ఎలక్షన్ సమీపిస్తున్న సందర్భంలో ఎలక్షన్ విధులలో నిమగ్నమవడం ఇలా ప్రభుత్వ కార్యక్రమాలలో రెవెన్యూ అధికారులు ఉండగా ఇసుక అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుకను తవ్వుకుంటూ విచ్చలవిడిగా ప్రజల నుండి డబ్బును దోచుకుంటున్నారు. ఈ అక్రమార్కులకు తోడుగా సెబ్ అధికారులు నిలుస్తున్నారని ఆరోపణలున్నాయి. అందులో భాగంగా ఆదివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకోగా పొంతనలేని సమాధానాలు చెబుతూ ఇసుక ట్రాక్టర్ యజమానులు వ్యవహరించారని రెవెన్యూ అధికారులు వాపోతున్నారు. స్పెషల్ ఎంఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు నిరంతరం పర్యవేక్షణను పక్కనబెట్టి వారి కళ్ల ముందే అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. అధికారులకు నగదు ఇవ్వని ట్రాక్టర్ యజమానులపై కేసులు పెడుతూ ఉన్నతాధికారుల దృష్టిలో విధిగా పనులు చేస్తున్నామని సాకును చూపిస్తూ అసలైన ఇసుక అక్రమ రవాణాదారులకు సహకరిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



సేవియర్ సంస్థ విధానాలపై సెమినార్

ప్రజాశక్తి-కావలి

వైజాగ్‌లో ప్రతిష్టాత్మకంగా గత 3రోజులపాటు జరిగిన జరిగిన షేర్‌ఎవిరీ గ్లోబల్ ఫౌండేషన్ ఎడ్యుకేషనల్ సమ్మిట్ -2024లో కావలికి చెందిన సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొని సేవియర్ సంస్థ ఎలా మొదలైంది.. విధివిధానాలు, ఆశయాలు, సిద్ధాంతాలను సెమినార్ రూపంలో 25 నిమిషాల పాటు అక్కడికి విచ్చేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులకు, వైజాగ్ నుంచి పాతికపైగా స్కూల్‌లో నుంచి వచ్చిన విద్యార్థులకు తెలియజేశారు. ప్రసంగం ముగిసిన తర్వాత అక్కడి శ్రోతలు సేవియర్స్ సభ్యులకు జయధ్వానాలు మోగించారు. కార్యక్రమంలో సేవియర్స్ సభ్యులు కీర్తి ప్రియ, సౌందర్య దీపిక, శ్రీ చరణ్, మౌర్యసాయి, రామన్, ప్రణీత్ పాల్గొన్నారు.



వీధి దీపాలకు మరమ్మతులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని శకునాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో వీధి దీపాల మరమ్మతులను సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా పూర్తిగా కాలిపోయిన విద్యుత్ దీపాల వాటి స్థానంలో కొత్త దీపాలు అమర్చారు. రాత్రి వేళ గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడకుండా వీటి మరమ్మతులు, కొత్త దీపాలు బిగించామని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. పల్లెలో సంక్రాంతి పండుగకు వచ్చే వారికి ఇబ్బంది పడకుండా ఇలా మరమ్మతు పనులు చేపట్టడంతో గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన పంచాయతీ ప్రజలకు ముందుగానే సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆయన నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగను నిర్వహించుకుంటారని, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, ఇదే సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలని మళ్లీ ప్రజలకు మరింత జరగాలని, సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణం ముసునూరు ఇందిరమ్మ కాలనీ యువత నిర్వహిస్తున్న కావలి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించటానికి విచ్చేసిన కావ్య క్రిష్ణారెడ్డికి స్థానిక యువత, క్రికెట్ కమిటీ సభ్యులు బొకే అందజేసి, శాలువాతో సన్మానం సత్కరించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలగడానికి, శరీర దారుఢ్యానికి, మనుసును నియంత్రించుకోవడానికి క్రీడలు చాలా అవసరమన్నారు. కుల, మతాలకతీతంగా స్నేహం చేయడానికి క్రీడలు తోడ్పడుతాయని తెలిపారు. క్రీడలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని క్రిష్ణారెడ్డి తెలిపారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-సీతారామపురం



మండలంలోని బోడ సిద్దాయపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్ఐ పత్తిపాటి అనూష పట్టుకున్నారు. ఎస్ఐ పి.అనూష తెలిపిన వివరాలు మేరకు సీతారామపురం నుండి అక్రమంగా మద్యాన్ని బోడ సిద్దాయపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తీసుకెళ్తున్నారని సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి ఆ వ్యక్తి వద్ద తనిఖీ చేయగా 14 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయని వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా మద్యాన్ని తరలించినా... విక్రయించినా... వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



భోగిమంటల్లో జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తమ సమస్యలు పరిష్కరించాలని గత 34రోజుల నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తుంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కొంచెం కూడా తమపై జాలి చూపడం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం భోగి పండగ అయినప్పటికీ కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పండగను కూడా పక్కనపెట్టి తమ సమ్మె కొనసాగించాలని సమ్మె ప్రాంగణానికి చేరుకొని భోగిమంట కార్యక్రమం ఏర్పాటు చేసి ఆ భోగిమంటలో ఎస్మా చట్టం తమకొద్దు అంటూ ఎస్మా జిఒ కాగితాలను భోగిమంటలో వేసి కాల్చి వేశారన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాధమ్మ మాట్లాడుతూ ఐదుసార్లు నాయకులను చర్చల్లో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వ ప్రతినిధులు సుముఖతను తెలియజేయకపోవడం బాధాకరంగా ఉందన్నారు. సెక్టార్ లీడర్లు కె.రమణమ్మ, జమీల, తదితరులు న్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 34వరోజు ఆదివారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీల శిబిరం వద్ద ఎస్మా నోటీసులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మెను విఫలం చేయాలని అంగన్‌వాడీలను రకరకాలుగా ఇబ్బందులు పెడుతూ బెదిరింపులకు గురి చేస్తూ ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి భయభ్రాంతులకి గురి చేయాలని చూడడం చాలా దారుణమన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు జారీ చేస్తున్నదని ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఇబ్బందులు కలిగించిన అంగన్‌వాడీల సత్తా చూడు అంటూ ముఖ్యమైన భోగి పండగ రోజు కూడా తమ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. పండుగ రోజులలో కూడా ఉద్యమం ఆగకుండా కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్‌వాడీల వర్కర్ల న్యాయమైన కోర్కెలను పరిష్కరించే అంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ప్రభుత్వానితో తాడోపేడో తేల్చుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తే ఈ ప్రభుత్వం ఇంటికి పోవడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చి తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకూ సిఐటియు అండతో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతంగా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘురావమ్మ, విజయలత, సుభాషిని, బిందు, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి మధుసూదన్ రావు, పి తిరుపాలు, అంగన్‌వాడీలు, హెల్పర్లున్నారు.



కావలిలో..

టిడిపి ఆధ్వర్యంలో 'భోగి సంకల్పం'

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర టిడిపి ఇచ్చిన పిలుపుమేరకు భోగి పండుగ సందర్భంగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి టిడిపి కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని "భోగి సంకల్పం" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి అరాచక, ఆటవిక పాలనలో వారు తీసుకొచ్చిన జిఒలైన జిఒనెంబర్ వన్, అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం ప్రయోగించడం, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులకు సంబంధించిన ప్రతులను అన్నింటిని భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో విధ్వంసకర పరిపాలన కొనసాగిస్తూ... అన్ని వర్గాల ప్రజలను వీధుల్లోకి తీసుకువచ్చి ఇబ్బంది పెడుతూ... ఈరోజు పరిపాలన కొనసాగించడం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. అదేవిధంగా చీకటి జిఒ వన్‌ను తీసుకొచ్చి ఎక్కడ బహిరంగ సభలు గానీ ప్రచారాలు గానీ నిర్వహించకుండా ప్రతిపక్షాలను ప్రజలను అడ్డుకొని వారి గొంతు నొక్కడానికి ప్రయత్నం చేయడాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి పరిపాలనకే చెల్లిందన్నారు. జగన్‌కు ఇదే చివరి సంక్రాంతి పండుగ అంటూ.. సైకో పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని సంక్రాంతి సందర్భంగా భోగిమంటల్లో దహనం చేస్తూ.. సైకో పరిపాలన పోయి సైకిల్ పరిపాలన రావాలని ప్రజలంతా కూడా అర్థం చేసుకొని ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం మన కోసం మన బిడ్డలు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, గొట్టిపాటి రాము, దేవకుమార్, జ్యోతి బాబురావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, చిట్టాబత్తిన మాల్యాద్రి, చిలకపాటి శ్రీనివాసులు, అక్కిలిగుంట సూర్యప్రకాష్ రావు, నలమోతుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



భోగిమంటల్లో జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న నాయకులు

పందెం రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-సీతారామపురం



కోడిపందేల స్థావరంపై దాడి చేయగా ఇద్దరు నిందితలను ఎస్ఐ పత్తిపాటి అనూష అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం ఎస్ఐ పి.అనూష వివరాలు తెలుపుతూ మండలంలోని పబ్బులేటిపల్లి అడవి ప్రాంతంలో తరచూ కోడిపందేలు నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు చేశామని ఘటనా స్థలంలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 4 కోళ్లు, ఆరు బైకులు, 4270 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. అలా నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని వెంకట్రావుపల్లి ఆర్లపడియ గ్రామాల పరిధిలో జరుగుతున్న కోడిపందం స్థావరాలపై ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో దాడులు నిర్వహించి 11మందిని కోడిపందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.11,410, మూడు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మూగజీవాలను హింసించకుండా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో సిబ్బంది ఏర్పాటు చేశామని చట్ట వ్యతిరేకంగా నిర్వహించే కోడిపందేస్తావురాలు సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇంకా రెండ్రోజులు పాటు జరిగే పండుగలు ఎవరైనా కోడిపందేలు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



పసుపులేటి సుధాకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

'యంగ్‌లైన్స్' ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

సంక్రాంతి పండుగ సందర్భంగా విశ్వనాథరావుపేట యంగ్ లైన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలను పిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ క్రీడాకారులను శాలువాలతో సన్మానించారు. సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడా అంటే బిట్రగుంటకు పేరని ఫుట్‌బాల్ క్రీడలతో రైల్వే ఉద్యోగాలు బ్యాంకుల్లో స్టేట్ గవర్నమెంట్‌లో ఉద్యోగాలు పొందారని మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. కమిటీ సభ్యులు గండూరి శ్రీనివాసులు, పెండ్లి వెంకటేశ్వర్లు, సాగర్, పెండ్లి రాజేష్, పేట శ్రీధర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బిట్రగుంటలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీల 16, 17 తారీకుల్లో బోగోలు కుమ్మరి వీధిలో జరుగుతాయని, మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు, ఐదో బహుమతి రూ.5వేలు ప్రైజ్ అందిస్తారని, ఆడదలచినవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా సెల్ అధ్యక్షుడు బోగిరి ప్రభాకర్ తెలిపారు.

భూహక్కు చట్టాలను రద్దు చేయాలి



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ చీకటి చట్టాలను తీసుకొస్తుందని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పేర్కొన్నారు. ఇటీవల తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టం ప్రజావ్యతిరేకమైందని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూ హక్కు చట్టాల ప్రతులను ఆయన ఆదివారం రైతులతో కలిసి భోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈ చట్టం వల్ల ప్రజల స్థిరాస్తి హక్కులకు భంగం వాటిల్లుతుందన్నారు. ఏవైనా వివాదాలు జరిగినప్పుడు రెండేళ్లలో పరిష్కారం జరగకపోతే ల్యాండ్ బ్యాంక్ కింద తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలా ప్రభుత్వ, ప్రయివేటు భూములను రైతుల వద్ద నుండి లాగేసుకుని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి ప్రభుత్వం చూస్తుందన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు అప్పజెప్పనుందన్నారు. భూములకు విలువలు పెరగడంతో పెద్దల కన్నుపడడంతో సామ్రాజ్యవాదులు ఆ భూములపై ఇతర దేశ వ్యాపారస్థులకు భూములను అప్పజెప్పేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 512 జిఒను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులకు బంగారం వాటిల్లే విధంగా తయారుచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-22ను రద్దు చేయాలని, ఆ రాష్ట్రంలో న్యాయవాదులు ఇటీవల సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసనలు ర్యాలీలు కొనసాగిస్తున్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని ఆల్ ఇండియా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను-22 వేసి తగలబెట్టారు. ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రతులను భోగిమంటల వేసి కాల్చివేశారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, తుమ్మల చంద్రారెడ్డి, షేక్.సంధాని, ఆత్మకూరు నాగయ్య, ఎం నాగేంద్ర, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుక ఇవ్వకపోవడం అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట

జగనన్న ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుకలు ఇవ్వక పోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఆదివారం బోగోలులో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ ప్రతి పండుగకు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ లాంటి పండుగలకు రూ.1500 విలువ చేసే కేజీ చింతపండు, కేజీ నూనె, అరకేజీ నెయ్యి, కేజీ కందిపప్పు, కేజీ బెల్లం ఇంటి వంటి పదార్థాలు రూ.1500 విలువ చేసే చంద్రన్న కానుకల పేరిట ప్రతి సంవత్సరం పండుగ రోజు ఇచ్చేవారని తెలిపారు. జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేద వాళ్ళ బడుగు వర్గాలు, దళితులు, గిరిజనులు, ఇతర మైనార్టీ వర్గాల వారు, తెల్లరేషన్‌కార్డుదారులు పండుగ పూట ఆడుక్కోకుండా 25 కేజీల బియ్యంతో తోటి ప్రతిఒక్కరూ పండుగు చేసుకొనే వారని తెలిపారు. జగనన్న వచ్చినప్పటి నుంచి పేదవారిని ఆర్థికంగా దెబ్బతీయడమే కాకుండా సర్వానాశనం చేశారని తెలిపారు. ముస్లిములకు కూడా కానుకల పేరిట నిత్యావసర వస్తువులు ఇచ్చేవారని తెలిపారు. పేదవారు ఒకరి దగ్గర ఆశించకుండా తన ఇంటిలో తన బిడ్డలతో పండుగ చేసుకొనే వారని తెలిపారు. జగనన్న పేదవారి కళ్ళల్లో ఆనందం కన్నా పేదవారిని చీకటిలో నెట్టడమే ప్రధానంగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్రావెల్, ఇసుక మాఫియా ద్వారా కోట్ల రూపాయిలు సంపాదించిన ఒక్క ఎమ్మెల్యే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవానికి కానుకలు ఇవ్వవచ్చన్నారు. తన పార్టీవారే సంపాదించుకునే విధంగా ప్రణాళికలు పెట్టి పేదవారిని గాలికి వదిలివేశారని తెలిపారు. కార్యక్రమంలో జ్యోతి రాఘవులు, నాటకరాణి వెంకటాద్రి, ఫిలిప్, దుగ్గిరాల, తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దళిత నాయకులు



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు పంచాయతీలో పేద ప్రజలకు, గ్రామ సచివాలయ సిబ్బందికి మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్ రమాదేవి ఆదివారం దుస్తులు స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సంక్రాంతి పండుగకు ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగరోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన పనులకు తమ స్వంత నిధులు వినియోగించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గోవింద వెంకటరమణారెడ్డి, రమణారెడ్డి, బొర్రా నారాయణరెడ్డి, సిద్ధంరెడ్డి వైభవ్, విష్ణువర్ధన్ రెడ్డి, గిరిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బెంగుళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రావూరు మహేష్ సంధ్య కుమారుడు రావూరు యస్మిత్ జన్మదినం సందర్భంగా ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అనాథల మధ్య కేక్ కట్ చేసి స్వీట్ భోజనం పండ్లు అందజేశారు. ఎపి జెఎసి చైర్మన్ అమ్ము శ్రీనివాసులునాయుడు సహకారంతో నాయకులు అలా శ్రీనివాసులు నాయుడు, జెఎసి కాపు కన్వీనర్ కిషోర్ రాయల్ దాసరి, ప్రెసిడెంట్ వై ఎల్ నరసింహానాయుడు, వనం శెట్టి చంద్రశేఖర్, ఆదరణ కేంద్రంలోని అనాథలకు బిర్యానీ, సీట్ల, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణకేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ పెద్దపెద్ద స్టార్ హోటల్స్‌లో పుట్టిన రోజులు జరుపుకొనే ఈ రోజులలో తమ అన్న కుమార్తె సంధ్య మహేష్‌లు తన కుమారుడు పుట్టిన రోజును, కాపు జెఎసి నాయకులు పండుగను అనాథ ఆశ్రమంలో అనాథల మధ్య జరుపుకోవడం ప్రశంసనీయమన్నారు. రావూరు మహేష్ సంధ్యలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం నిర్వాహకులు సింహాద్రి భవాని, యస్మిత్, మేనమామలు కట్టిపల్లి శ్రావణ్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా భోగి సంబరాలు



అల్లూరులో సంబరాలు చేసుకుంటున్న రాజ్యసభ సభ్యులు బిఎంఆర్

ప్రజాశక్తి-అల్లూరు

భారతదేశంలో ఎంతో ఇష్టంగా చేసుకునే పండుగ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఆదివారం భోగి పండుగ కావడంతో 13వ తేదీ అర్ధరాత్రి నుండి గ్రామ గ్రామాల్లోని యువకులు భోగి మంటలను వేసేందుకు ఎంతో ఉత్సాహంగా సంతోషంగా 12 గంటల నుండి గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ కష్టనష్టాలను, బాధలను మరిచిపోయి కొత్త సంవత్సరం సంతోషంగా భోగభాగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ప్రతి ఒక్కరు తుల తుగాలని మండలంలోని ప్రతి గ్రామంలో భోగిమంటలను వేసి పండుగ సందర్భంగా సంతోషంగా గడిపారు. పండుగ వేళ సంబరాలలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సొంత గ్రామం ఇసుకపల్లిలో సంక్రాంతి సందర్భంగా గత పది రోజుల నుండి చుట్టుపక్కల గ్రామాల యువకులకు ఆటలు పోటీలను నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో క్రీడలను నిర్వహించి గెలుపొందిన టీములకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే పండుగ సందర్భంగా తమ గ్రామానికి వచ్చిన మస్తాన్ రావుకు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గంగమ్మ ఆలయం ప్రాంగణంలో మహిళలకు భారీస్థాయిలో ముగ్గురు పోటీ నిర్వహించారు. అలాగే పండగకు యువకులకు, గ్రామస్తులకు ఆనంద అందించేందుకు జబర్దస్త్ టీముతో సాంస్కృతిక కార్యక్రమాలను, పాట కచేరీలను ఇసుకపల్లి శివాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌రావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో ఆనందంగా ఇలాంటి పండుగలు మరెన్నో చేసుకోవాలని, ప్రాచీన సాంప్రదాయాలను మరవకుండా ఈ తెలుగు పండుగలను చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆటల పోటీలలో, ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ప్రతి గ్రామంలో భోగి మంటలు అంబరాన్నంటాయి. ఆదివారం భోగి పండుగ పురస్కరించుకుని యువకులు పెద్ద ఎత్తున ముందుగా సిద్ధం చేసుకున్న తాటి ఆకులు, పోగు చేసుకున్న చెత్తతో వేకువజామున యువకులు కుటుంబ సమేతంగా భోగి మంటలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. మహిళలు ముంగిళ్లలో ముగ్గులు, భోగి పండ్లు గొబ్బెమలతో వీధులను నింపేశారు. దాంతో గ్రామంలో ఏ వీధిలో చూసిన ప్రత్యేక సంతరించుకుంది.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా భోగి సంబరాలను పెద్దలు, చిన్నారులు, యువత ఆదివారం వేకువ జామున ఘనంగా జరుపుకున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన బంధువులు రావడంతో గ్రామాలు కలకలలాడుతున్నాయి. మహిళలు సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. యువకులు పతంగులు ఎగురవేశారు.





డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య క్రీడాప్రాంగణంలో ఆదివారం రెండవ రోజు ప్రారంభమైన క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. మొదటి రోజు ప్రారంభమైన ఫుట్‌బాల్, వాలీబాల్, ఆటలు, పూర్తికాగా క్రికెట్ టోర్నమెంట్ 40 టీములతో కొనసాగుతుంది. రెండవరోజు ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ నాయకులు కావాటి సురేష్, ఖాజా రసూల్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గద్దర్ బాబు, సిపిఎం జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, సిఐటియు నాయకులు ఎ.మహేష్ హాజరయ్యారు. షటిల్ టోర్నమెంట్ సోమవారం సాయంత్రం డాక్టర్ ఎస్ఆర్‌జెడిగ్రీ కళాశాలలో ఇండోర్ స్టేడియంలో జరుగుతుందని నిర్వాహకులు నందా శ్రీనివాసులు రిచర్డ్ తెలియజేశారు.



ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని బండగానిపల్లె పంచాయతీలో సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు క్రీడాపోటీలను నిర్వహించినట్లు నాయకులు కాకు వెంకటయ్య తెలిపారు. ఆదివారం సంక్రాంతి సందర్భంగా పట్టణాల నుంచి పల్లెలకు వచ్చిన యువతతో సరదాగా ఈ ఆటలు పోటీలు నిర్వహించడంతో ఒకరినొకరు మమేకమై గ్రామాల్లో మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



వేమిరెడ్డి దంపతులకు ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి తిరిగి 'ముఖ్యమంత్రి' పీఠం అధిష్టించాలని కోరుతూ 40మంది వేదపండితులతో జనవరి 20 శనివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొడవలూరు మండలం, నార్త్ రాజుపాళెం గ్రామంలో "శ్రీ నారికేళ సహిత రసలింగేశ్వర (పాదరసం) మహా రుద్రాభిషేకం, సుదర్శన యాగంలో పాల్గొనాల్సిందిగా రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసానికి చేరుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు.